# రాంగ్ ఏంగిల్

## బి.వి. రమణారావు

"హలో బ్రదర్! హౌ ఆర్ యు!" అన్న పలకరింపుతోబాటు బుజంమీద చెయ్యిపడగానే ఎవరా అని ఒక క్షణం ఆలోచించి, అంతుపట్టక, చేతిలో పేకముక్కలు డ్రాప్‌చేసి 'నెక్ట్స్' అంటూ వెనక్కి తిరిగేను. వొచ్చినవాడు కల్యాణరామ్, "ఏరోయ్! ఎక్కణ్ణుంచి ఊడిపడ్డావు!" అంటూ పక్కనే వున్న కాళీ కుర్చీలాగి అందులో కూలేశాను. బేరర్‌ని పిలిచి రెండు భోటా తెమ్మన్నాను.

"రెండెందుకురా ఒక్కసారి! ఓడాం తర్వాత ిటి ఏడవొచ్చుగా" అన్నాడు కల్యాణి.

"నాతోబాటు నువ్వూ కోరస్‌లో ఏడుస్తావని" అన్నాను.

"క్షమించు బ్రదర్. ఎప్పుడో చిన్నప్పుడు నీలాంటి పోరంబోకులతో స్నేహంచేసిన పాపానికి జన్మంతా శిక్షనుభవించమంటావా!"

"ఎప్పణ్ణుంచిమానేశావు?"

"సత్సంగత్వే నిస్సంగత్వం, నిస్సంగత్వే నిర్మోహత్వం-అన్నాడు ఆదిశంకరుడు. అంచేత నీ దుస్సాంగత్యాన్ని త్యజించిన పవిత్ర క్షణం నుంచీ ఆ వ్యామోహం నశించింది...సారీ లేడీస్ అండ్ జంటిల్మన్...అయ్ మీన్ నో అఫెన్స్" అంటూ టేబుల్ అంతా కలియజూశాడు.

"కల్నల్ బాలరాజ్, మిసెస్ ప్రమీలా బాలరాజ్, మిసెస్ బ్రిజ్ మోహన్, నందకిశోర్, ఆనంద్‌మిశ్రా, బీగమ్ అన్సారి, చిరంజీవి, నరేందర్" అంటూ అందరినీ కల్యాణికి పరిచయం చేశాను. 'కల్యాణి' వాడికలం పేరు.

"మై డియర్ యంగ్‌మేన్ వాటార్యూ?" అని అడిగేడు కల్నల్ బాలరాజ్, మీసాలు దువ్వుకుంటూ.

"నావలిస్ట్ ఎండె పొయెట్" అన్నాను వాడి జీవిత పరమావధి తెలుసు కనక.

"కవిత్వమూ! దానికి విస్కీ దండగ. చెరుకు రసంచాలు" అన్నాడు బాలరాజ్ ఇంగ్లీషులో.

"డోంట్ బి యాడ్, బాలూ! మిల్రిటీ వాడికేం తెలుసు పొయిట్రీ మజా! మిస్టర్ కల్యాణరామ్ మిమ్మల్నెక్కడో చూసినట్టు గుర్తు..." అంటూ పలకరించింది ప్రమీల బాలరాజ్.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను...అవును జ్ఞాపక మొచ్చింది. మొన్న భంగ్రాడాన్స్ ప్రోగ్రాంలో మీ యిద్దరి పక్కన కూర్చోడం జరిగింది." అన్నాడు కల్యాణి.

"యు ఆర్ రైట్. నైస్ టు మీట్‌యు ఎగయిన్" అంది ప్రమీల.

"కత్తో, తుపాకో, కనీసం విస్కీవాసనోవున్న వాణ్ణి తప్ప యిలాంటి కవుల మొహాలు నాకు జ్ఞాపకముండవు" అన్నాడు కల్నల్ మరింత రెచ్చిపోతూ.

"షటప్, యూ డ్రింక్. ప్లీజ్ డోంట్ మైండ్ హిం" అంది ప్రమీల.

మా టేబుల్లో పేకాడందీ తాగందీ ఆవిడొక్కర్తే. ఇద్దరూ కలిసే క్లబ్‌కొస్తారు. ఆవిడ కాసేపు బేడ్ మిన్టనో, పింగ్‌పాంగో ఆడి తర్వాత పత్రికలు తిరగేస్తూ భర్త పక్కన కూర్చుని డెయిలీడోస్ రెండున్నర పెగ్గులూ అయిపోగానే బలవంతంగా లేవగొట్టేసి తీసుకుపోతుంది. ఇదీ వాళ్ళ దైనందిక కార్యక్రమం. ఆవిణ్ణిచూస్తే భర్తకేకాదు బేరర్స్‌కికూడా హడల్. ఆవిడ ఆజ్ఞ తెందే బేరర్స్‌కూడా మరో అరపెగ్ యిమ్మని కల్నల్ మొరపెట్టుకున్నా వాళ్ళివ్వరు.

"దేశం కోసం ప్రాణాల్ని సయితం లెఖ్ఖచెయ్యకుండా పోరాడిన త్యాగమూర్తి కల్నల్. ఆయన్ని కల్సుకోడమే అదృష్టం. ఆయన ఆక్షేపణలన్నీ ఆశీస్సులే!" అంటూ సద్దుకున్నాడు కల్యాణి

"యుద్ధంలో చచ్చినవాడు ధైర్యవంతుడు. ఓసారే చస్తాడు. అక్కడ చావకుండా యింటి కొచ్చినవాడు పిరికివాడు. పెళ్ళాం చేతుల్లో రోజూ చస్తాడు" అన్నాడు కల్నల్ బాలరాజ్. అందరం నవ్వుకున్నాం. ఈ ధోరణిలో మాట్లాడటం కల్నల్‌కి మామూలే.

"అయ్ సే మైడియర్ ఫ్రెండ్ ఆర్యూ మేరీడ్?" అని అడిగేడు కల్నల్ బేరర్ అందించిన గ్లాసు అందుకుంటూ.

"నో సర్" అన్నాడు కల్యాణి

"దెన్ యు ఆరే జీనియస్. అయ్‌లవ్ టు రీడ్ యువర్ పొయిట్రీ!" అన్నాడు కల్నల్. ప్రమీలతో సహా అందరం గొల్లుమని నవ్వుకున్నాం.

అదే అదను చూసుకుని బిల్స్ సైన్‌చేసి, టోకెన్స్ యిచ్చేసి డబ్బు తీసుకున్నాను. ఈలోగా మిసెస్ ప్రమీలా బాలరాజ్‌కి తన దగ్గిరున్న 'ఫ్లేమ్ ఆఫ్ ఫేమ్' అని వాడు రాసిన పుస్తకానికి యింగ్లీషు అనువాదం ఓ కాపీ తన సంతకంతో ప్రెజెంట్ చేశాడు. అందరికీ గుడ్‌నైట్ చెప్పి బయటపడ్డాం.

వాడూ నా వెనకాలే వొచ్చి నా పక్కనే కార్లో కూర్చున్నాడు. కల్యాణ్ నేనూ చిన్నప్పట్నుంచి కలిసి చదువుకున్నాం. పెద్ద ఆస్తికి ఏకైక వారసుడు. చదువుకునే రోజుల్లోనే తల్లితండ్రులు పరమపదించడంతో పైలా పచ్చీస్‌గా తిరుగుతూ సాహిత్యసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానంటూ బియస్సీ ఫేలై చదువుకి స్వస్తిచెప్పి విజయవాడలోనే స్థిరపడ్డాడు. పై చదువులు చదువుకుని ఉద్యోగంచేస్తూ నేనిక్కడున్నాను. మంచివాడూ స్నేహపాత్రుడే కాని వాడుకోసే కోతలు వింటూ నమ్ముతున్నట్టు నటించే ఓపిక మనకుండాలి. వాడూ నాలాగే నలభయ్యోపడిలో పడ్డాడు. కాని పెళ్ళీ పెడాకులూలేదు. ఆడాళ్ళ సైకాలజీ తను క్షుణ్ణంగా అర్ధంచేసుకున్నట్లూ

**రాంగ్ ఏంగిల్! వాణ్ణి సంస్కరించడం మనతరంకాదు. ఆవిడ సంగతి ఆలోచించు. ఏ మేకప్ లేకుండా ఎంత అందంగావుందో చూశావా! షీ యీజె రేర్‌బ్యూటీ. ఆమె అందం బూడిదలోపోసిన పన్నీరు కాకుండా చూడాలి.**

ఒక్కొక్క స్త్రీని ఒక్కొక్కరకమైన ఆయుధంతో జయించొచ్చుననీ సిద్ధాంతాలు ప్రబోధిస్తూ వుంటాడు. వాడితో వాదంచే ఓపికలేక వాడి మంచితనాన్ని దృష్టిలో వుంచుకుని వాడి పరిశోధనకి మెచ్చుకుని వాడి వెనక్కాల నవ్వుకునే



వాళ్ళం. ఇటీవల వాడి సిద్ధాంతాల్ని కార్యరూపంలో నిరూపించడానికి పూనుకున్నట్టు చాలామంది స్నేహితుల ద్వారా విన్నాను. పిలిచినా పిలవకపోయినా ఎక్కడ సాహిత్య సభలున్నా సాంస్కృతిక ప్రదర్శనలున్నా వీడక్కడ సొంత ఖర్చుతో ప్రత్యక్షం.

"ఏరా ! ఎన్నాళ్ళనుంచి ఈ జంటనగరాల్ని పావనం చేస్తున్నావు ?" అని అడిగేను.

"నాల్రోజుల్నించి. ఈసారి తెలుగు మహాసభలు అమెరికాలో పెడతారుగా. దానికి దెలిగేట్స్‌ని సెలక్ట్‌చేసే కమిటీలో నన్నో మెంబరుగా వేశారు. దెలిగేట్‌గా నీ పేరుకూడా వెయ్యమంటావా ?"

"నేను రచయితనీ కాను, కళాకారుణ్ణీ కాను" అన్నాను.

"ఇప్పుడు నీ పేరు దెలిగేట్ లిస్ట్‌లో యిరికించేస్తే అప్పటికి నువ్వేదో ఒకటి అయిపోతావు. అలాంటి వాటికి సాహిత్య ప్రపంచంలో బోలెడు ముడిసరుకు అమ్మకానికుంది. ఇంతకీ కిందటిసారి కౌలాలంపూరెళ్ళిన వాళ్ళంతా రచయితలా ? కళాకారులా ?"

"ఒద్దులే" అన్నాను.

"సరే నీ ఖర్మ" అన్నాడు క్లుప్తంగా.

"ఎక్కడదిగేవు ?"

"హోటల్ ఆనంద్ సౌథ్ పస్తావా స్కాచ్ విస్కీ వుంది"

"మానేశానన్నావు !"

"మిసెస్ ప్రమీలా బాలరాజ్‌కి తాగే వాళ్ళండే అసహ్యం."

"నీకెలా తెలుసు ?"

"మొన్న సాయంత్రం భంగ్రా డాన్స్ ప్రోగ్రాంలో పోదామని అతనూ, కూర్చోమని ఆవిడ ఒకళ్ళమీద ఒకళ్ళు బుసలు కొట్టుకుంటూ ముళ్ళమీద కూర్చున్నట్టు కూర్చున్నారు. చివరికి ఆవిడ ప్రాణం విసిగి" యూ బ్లడీ డ్రంక్ బిహేవ్ యువర్ సెల్ఫ్" అని గదమాయించేక, కళ్ళూ నోరూ మూసుక్కూర్చున్నాడు. నేను తాగనన గానే సమాజంలో యింత బుద్ధిమంతులు కూడా

వున్నారా అన్న అప్రీసియేషన్ ఆవిడ మొహంలో కనబడలేదూ !" అన్నాడు.

"ఏడిశావులే. ఇంతకీ ఆవిడ మెప్పు నీకెందుకురా !" అని అడిగాను వాడి ధోరణి అర్ధంకాక.

"నేను నిన్నల్లా శ్రమపడి, ఆరాతీసి, సాయంత్రం ఆవిడిక్కడుంటుందని తెలుసుకుని ఆవిడ కోసం యిక్కడికొచ్చేను, నీ కోసం అనుకున్నావా ! డేంఫూల్" అన్నాడు.

ఎంత ఫ్రెండయినా బుద్ధియింత స్థైరితలలేస్తే ఎవరికైనా వొళ్ళు మండుతుంది. "సరే...మా యింటికొస్తావా భోంచేసి పోదువుగాని" అన్నాను. రాదన్న నమ్మకంతో, ఏ సభలకో సన్మానాలకో, అపర కర్మలు జరిపించే పురోహితుణ్ణిలాగ, ఇటువంటి రచయితల్ని పిలుస్తారుకాని, ఏరికోరి ఎవరూ యిలాంటి వాణ్ణి యింటికి పిలుస్తారనుకోను. వీడిలో ఓ అరగంట మాట్లాడితే వీడిమీద పిచ్చితోనూ వీడికవిత్వంతోనూ నాకు తలతిరిగి పోయేలాగనిపించింది.

"పెళ్ళయిన యిరవయ్యేళ్ళకైనా నీకీబుద్ధి పుట్టింది. సరేపద. నేనూ యిప్పుడు హోటల్‌కెళ్ళి చేసేదేమీలేదు" అన్నాడు.

ఎడ్వన్స్ యిన్ఫర్మేషన్ లేకుండా మళ్ళీ యింటికి గెస్టును తీసుకొచ్చినందుకు మా ఆవిడ చెయ్యబోయే రభసనీ, నోరుజారిన నా తెలివి తక్కువనీ తీరుబడిగా నిందించుకుంటుండగా కారు యిల్లు చేరింది.

వీడు ఫలానా అని పరిచయం చెయ్యగానే మా ఆవిడ ఆనంద తన్మయత్వంలో "మీరు రాసిన కీర్తిజ్వాల సీరియల్ చాలా బాగుందండి. మా మహిళామండలి వాళ్ళందరూ మీ రచనలంటే చెవికోసుకుంటారు అంటూ నాకేసి తిరిగి" కల్యాణి గారు మీ ఫ్రెండని ఎప్పుడైనా చెప్పేరా ! ఎంతసేపూ తాగుబోతుల్నందర్నీ తీసుకొచ్చి యింట్లో పార్టీలంటూ నా ప్రాణాలు తీస్తారు కాని !" అంటూ మందస్మిత వదనంతో నాపై కటాక్ష వీక్షణం ప్రసరించింది.

"వాడింత గొప్ప రచయితని నాకు తెలీదు" అన్నాను.

"చూడు చెల్లాయ్. అది వాడి తప్పుకాదు. వాడి అభిరుచులూ, వాడి స్నేహితులూ వాడి లోకం వేరు." అన్నాడు నాకేసి కన్నుగీటుతూ.

"ఇలా తీసుగొస్తున్నట్టు కాస్త ముందుగా ఫోన్ చేసుంటే, మా మహిళామండలి సభ్యుల్ని పిలుద్దును" అంది.

"చెల్లాయ్ ! నా అదృష్టం బాగుంది కాబట్టి ఇలా కాస్సేపు కబుర్లు చెప్పుకుంటూ సరదాగా భోంచేసే అవకాశం కలిగింది. వొచ్చి వారం రోజులైంది, ఈ సభలూ సన్మానాలూ తాటాకు శగలు పొగలతో ఉడికిపోతున్నాను... అవును ఈ అమ్మాయెవరూ ? మీ చెల్లెలా ?" అంటూ మా అమ్మాయికేసి చూపెట్టేడు.

"మా అమ్మాయండీ... ఇంటర్ ఫస్టియర్"

"రియల్లీ ! మిమ్మల్నిద్దర్నీ చూసిన వాళ్ళు అక్కాచెల్లెళ్ళనుకుంటారు కాని తల్లీ కూతుళ్ళనుకోరు" అన్నాడు వాడి దివ్యదృష్టితో చూస్తూ.

"మా ఆవిడ ఉపయోగించే సౌందర్య సాధనలు గురించి తర్వాత తీరుబడిగా వివరిస్తుంది. ఈలోగా వంటా వడ్డన సంగతి చూడనీ. పద హాల్లో కూర్చుందాం" అంటూ వాణ్ణి టి. వి. ముందర కూలేశాను.

"ఎన్నాళ్లుంటావీవూళ్ళో ?" అని అడిగేను.

కల్నల్ బాలరాజ్ దంపతుల్ని ఎన్నాళ్ళనుంచి ఎరుగుదువు ?" అని అడిగేను అదేదో నా ప్రశ్నకి సమాధానమైనట్టు.

"ఏవో గొడవల్లోపడి డిస్మిసై ఈ మధ్యనే వొచ్చేడు. సరే వాళ్ళ గొడవెందుక్కాని..."



**ఏది**

"మీ హోటల్లో కాఫీరేటు అన్నింటి కన్నా రెట్టింపు వుందేమిటి ?" ఆశ్చర్యంగా అడిగాడు అరవిందం.

"డికాషను, పాలు పంచదార విడివిడిగా ఇస్తాం. ఎవరికి ఎంతెంత కావాలో వాళ్ళే కలుపుకుంటారు" చెప్పాడు సర్వర్.

—సి. హెచ్. లక్ష్మిప్రియ (నందిగామ)

"మైగాడ్ ! నువ్వింత సెల్ఫిష్ ఫెలో వనుకోలేదు. తాగుబోతు మొగుడుతో ఆవిడనలా నరక యాతన ననుభవిస్తుంటే సహాయం చెయ్యకపోగా, సానుభూతికూడా లేకుండా వాళ్ళ గొడవ మనకెందుకంటావా !"

"ఏం సాయం చెయ్యమంటావు ! వాడినోట్లో గుడ్డలు కుక్కి ఓ గదిలో పారేసి..."

"రాంగ్ ఏంగిల్ ! వాణ్ణి సంస్కరించడం మన తరం కాదు. ఆవిడ సంగతి ఆలోచించు. ఏ మేకప్ లేకుండా ఎంత అందంగా వుందో చూశావా ! షీ యీజె రేర్ బ్యూటి. ఆమె అందం యౌవ్వనం, చదువూ, సంస్కారం బూడిదలో పోసిన పన్నీరు కాకుండా చూడాలి. అలా జేజెమ్మలా చూస్తూ కూర్చోడం కాదు. ఆమెతో స్నేహం చెయ్యాలి, ఆమెలో ఉత్సాహం కలిగించాలి షి నీడ్స్ హ్యూమర్ రొమాన్స్..."

"రొమాన్స్ గిమాన్స్ అంటూ పేల్తున్నావు ! వాళ్ళకో పదిహేనేళ్ళ కొడుకున్నాడు. డెహ్రాడూన్ సైనిక స్కూల్లో చదువుకుంటున్నాడు. అంత బాధ్యతగల స్త్రీ..."

"చివరకి ఏ కారు డ్రయివర్‌తోనో..."

"నోర్ముయ్"

"హోరి పిరికి పందా ! ఆడవాన్ని గురించి నీకంతే తెలుసు ! 'ఫ్రెయిల్టీ ! దై నేమ్ యీజ్ వుమన్' అంటూ షేక్‌స్పియర్ లాంటి వాడు గొంతుకు చించుకు ఆక్రందించేడు...సరేలే ఆవిడ విషయంలో నువ్వు మనస్సు పాడుచేసుకోకు"

"అయితే వాళ్ళింటికెడతావా ?"

"నే నావిడకి ప్రెజెంట్ చేసిన పుస్తకంలో నా హోటల్ రూం నెంబరిచ్చేను. ఆవిడే టెలిఫోన్ చేసి ఎక్కడ కల్సుకోవాలో చెప్తుంది."

"ఇలాంటి వెధవ్వేషాలేస్తూ పీకలమీదకి తెచ్చుకోకపోతే పెళ్ళి చేసుకుని హాయిగా..."



"పెళ్ళా! 'పాలు సమృద్ధిగా దొరకుతుంటే ఆవుని పెంచడం అవివేకం' అన్నాడు సర్ సి ఆర్. రెడ్డి. అంచేత పెద్దల మాటలు మనం గౌరవించాలి" అన్నాడు. వాడి వేదాంతం వింటుంటే వొళ్ళు మండిపోయింది. వివేకం

విచక్షణా జ్ఞానంలేని ఇలాంటి మూర్ఖుడితో వాదించి లాభం లేదని వూరుకున్నాను. మిసెస్ ప్రమిలా బాలరాజ్ క్షమించి వూరుకున్నా, వీడి సంగతి పసికట్టేడంటే కల్నల్ బాలరాజ్ ష్యూర్‌గా వీణ్ణి షూట్ చేస్తాడు. అఫ్‌కోర్స్ ఆవిడ చాలా అందమైందే. ఒక వేళ ఆవిడకీ అలాంటి అభిప్రాయమున్నా కూడా ఎంత రిస్క్! మొన్న చూశాట్ట, ఇవ్వాళ మాట్లాడేడు, రేపు... మైగాడ్! ఎంత ధైర్యం! నేను పిరికిపందనుట! ఇలా ఆలోచిస్తూ యాంత్రికంగా టి. వి. లో జాతీయ కార్యక్రమం చూస్తూండగా భోయినం రెడీ అని పిలుపొచ్చింది.

భోజనాల దగ్గిర మా ఆవిడ వాడి రచనలు గురించీ, వాటిలో ఆశయాలూ, ఆదర్శాల గురించీ, సమాజంలో స్త్రీపట్ల వాడి అభ్యుదయ భావాలు గురించీ వాటిలో పాత్రలు సన్నివేశాల్తో సహా ఏకరువుపెట్టి "ఈసారి సకుటుంబంగా రావాలి మా యింటికి." అని ఆహ్వానించింది. "తప్పకుండా వస్తాను చెల్లాయ్. నీ ఆదరణ, అభిమానం చూస్తుంటే ఇప్పుడే వెళ్ళి మా ఆవిణ్ణి వెంటబెట్టుకు రావాలనిపిస్తుంది" అన్నాడు నవ్వుతూ. వీడికి పెళ్ళీ పెడాకులూ లేదని చెబుదామనుకుంటుంటే నోరు మూసుకు విని ఆనందించమన్నట్టు సౌంజ్ఞ చేశాడు. మా ఆవిడ అమాయకత్వానికి నవ్వుకున్నాను.

వాణ్ణి హోటల్లో దిగబెట్టేసి తిరిగొచ్చి ముందర "సరదాగా రేపు సాయింత్రం యిక్కడ డిన్నర్ ఏర్పాటు చేస్తాను నీ వైఫ్ నీ డాటర్నీ యిక్కడకి తీసుకురా, కాదనకు." అంటూ చెయ్యి పట్టుకున్నాడు.

"వీలుపడదురా, రేపు వూరెడుతున్నాను." అన్నాను.

"పోనీ ఎల్లుండి? ఇంటికి పిలవలేని దురదృష్టవంతుణ్ణి. కాదనకు."

"నాలుగురోజుల వరకూ వూళ్ళో వుండను. ఈసారి నువ్వొచ్చినప్పుడు తప్పకుండా తీసకొస్తాను" అని ప్రోమిస్ చేసి బయటపడ్డాను

వైజాగ్ వెళ్ళి నాల్రోజులు తర్వాత తిరిగొచ్చేను. ఇంట్లో అడుగుపెట్టగానే సంతోషంతో పొంగిపోతూ "మీరు నిన్ననే తిరిగొచ్చుంటే బావుండేది, కళ్యాణిగారూ ఆయన భార్యా నిన్న మధ్యాహ్నం నుంచి సాయింత్రం వరకూ మనింట్లోనే వున్నారు. పాపం! ఆవిడకి ప్రయాణమంటే ఎలర్జీట. విపరీతమైన తలనొప్పితో బాధపడుతుంటే వాళ్ళిద్దర్నీ మన ఎ. సి. రూంలోనే వుండమన్నాను. ఆవిడకి తెలుగు రాదు. లవ్ మారేజీట. మనిషి మాత్రం చాలా అందమైంది. ఆయనకి తగ్గ జోడి." అంటూ గుక్క తిప్పుకోకుండా ఆవిడ చెబుతుంటే నిర్ఘాంతపోయాను.

"కానీ కట్నం పుచ్చుకోకుండా పెళ్ళి చేసుకున్నాడటండీ" నేను మాట్లాడకుండా దాన్ని గురించే ఆలోచిస్తున్నాననుకుని.

"ఇదంతా ఆవిడ చెప్పిందా వాడు చెప్పాడా?" అడిగేను.

"ఆవిడతో మాట్లాడిందేదీ! రావడంతోనే తలకాయ్ చేత్తో పట్టుకు దిగింది. మాయదారి రోగం! పాపం! అదేం రోగమండీ!

"నువ్వే చెప్పావుగా మాయదారిరోగం అని." అన్నాను.

"ఆయన్ని నిన్న సాయింత్రం మా మహిళా మండలి సభ్యుల కందరికీ పరిచయం చేశాను. వాళ్ళెంత సంబరపడిపోయారో?"

"ఆవిణ్ణి పరిచయం చెయ్యలేదా?"

"పాపం! వొచ్చినప్పట్నుంచీ ఆవిడ గది లోంచి బయటకు రాలేదు. స్లీపింగ్ పిల్లేసుకున్నా నిద్ర పట్టలేదుట. లోపలికెళ్ళి పలకరిద్దామంటే ఆయనా ఆ గదిలోనే వున్నాడాయిరి. వెళ్ళిపోతున్నప్పుడు చాలా శ్రమిచ్చేం అంటూ యిద్దరూ చాలా నొచ్చుకున్నారు. ఏదో చాలా ముఖ్యమైన వుత్తరంట కల్యాణి గారు మీకిమ్మన్నారు." అంటూ వుత్తరం అందించింది. చింపి చదివేను.

మై డియర్ ఫెలో

నీ సలహా పాటించనందుకు మన్నించు. హోటల్‌కి రావడానికి భయపడింది. అంచేత గత్యంతరం లేక మీ యింటికి తీసుకొచ్చేను. అయితే యిది నీ యిల్లనీ ఆమె నీ యిల్లాలనీ తెలియనివ్వలేదు.

ఆడదానికి ఆడదే పరమశత్రువు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ ఆవిడ మళ్ళీ ఆవిడిని కలుసుకోకుండా జాగ్రత్తపడు. లేకపోతే అందరం నవ్వులపాలవుతాం.

మీ ఆవిడ నిజంగా దేవత. సొంత అన్నలాగ నన్నభిమానించి ఆదరించింది. ఆమెకి నా ఆశీస్సులు.

నీ
కల్యాణి.

*



## సన్యాసం

"సన్యాసం తీసుకుంటానని కొన్నాళ్ళుగా చెబుతున్నావు, ఇంకా తీసుకోలేదేం?" అడిగాడు కుటుంబరావుని, సన్యాసిరావు.

"పగలంతా అలాగే అనుకుంటూ, రాత్రయేసరికి మనస్సు మారిపోతోంది" చెప్పాడు కుటుంబరావు.

—సి. హెచ్. చెన్నకేశవరావు (నందిగామ)

